దిలావర్పూర్‌లో ఉద్రిక్తత... పోలీసులపై రాళ్ల దాడి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 334 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- గురువారం 28 నవంబర్ 2024

# కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

- మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా వివరాలు 2లో

### రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు

# మత మార్పిడి

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని వివరాలు 2లో

### దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు

# దిగొచ్చిన రేవంత్ రెడ్డి

- లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో
- వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు
- నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట
- డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం
- విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది
- సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు
- ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్, 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ వివరాలు 2లో




### పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై

# హైకోర్టు ఆగ్రహం

- చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

# నాది బీజేపీ డీఎన్ఏ..

- ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు
- ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు. వివరాలు 2లో

# గౌతమ్ అదానీపై గందరగోళం..

- లోక్‌సభలో విపక్షాల గందరగోళం
- అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ
- అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్
- కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ,నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని వివరాలు 2లో

# ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

- నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?
- కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత







# తెలంగాణాలో ద్వైపాక్షిక సంబంధాలకు బల్గేరియా ఆసక్తి: ఐటి మంత్రి...

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

(మొదటి పేజీ తరువాయి)

అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

## నాది బీజేపీ డీఎన్ఏ..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## తెలంగాణాలో ద్వైపాక్షిక సంబంధాలకు బల్గేరియా ఆసక్తి: ఐటి మంత్రి...



**హైదరాబాద్, నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణాతో వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు నెలకొల్పేందుకు బల్గేరియా ఆసక్తితో ఉందని భారత్ లో ఆ దేశ రాయబారి డా.నికోలాయ్ యాంకోవ్ వెల్లడించారు. బుధవారం నాడు సచివాలయంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో భేటీ అయ్యారు.ఆ దేశపు కాన్సులేట్, సుచిర్ ఇండియా ఇన్ ఫ్రా సిఇఓ డా. కిరణ్ కుమార్ ఆయనతో ఉన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించి ఒక కామన్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు అంగీకరించారు. నూతన ఆవిష్కరణలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్ లో తమ రాష్ట్రంలో అద్భుతమైన ఎకోసిస్టమ్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయనకు వివరించారు. త్వరలో ఇరు దేశాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపాలని శ్రీధర్ బాబు చేసిన ప్రతిపాదనకు డా.నికోలాయ్ యాంకోవ్ సంసిద్ధత వ్యక్తం చేసారు. సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతకుంట వెంకటరమణా రావు (పెద్దపల్లి), మందుల సామేల్ (తుంగతుర్తి), పరిశ్రమల శాఖ కమిషనర్ డా. మల్సూర్, టీజీఐఐసీ సిఇఓ వి. మధుసూదన్ లు పాల్గొన్నారు.

## దిలావర్పూర్‌లో ఉద్రిక్తత... పోలీసులపై రాళ్ల దాడి

**నిర్మల్:నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ రైతులు ఆందోళనలు చేపట్టారు. 61వ నెంబర్ జాతీయ రహదారిపై ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నాలుగు గ్రామాల రైతులు నిరసనలు తెలిపారు. మంగళవారం నుంచి స్థానికులు ఆందోళన చేస్తున్నారు. నిన్న ఆర్‌డిఒను నాలుగు గ్రామాల రైతులు నిర్భందించారు. పోలీసులపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. పురుగుమందు డబ్బాలతో మహిళలు నిరసన తెలిపారు. రోడ్లపైకి ఒక్కసారిగా ఆందోళనకారులు దూసుకొచ్చారు. ఈ ఆందోళనతో 10 కిలోమీటర్ల మీర వాహనాలు నిలిచిపోయాయి. భైంసా నుండి వచ్చే వాహనాలను కల్లూర్, నర్సాపూర్ గ్రామాల నుండి నిర్మల్ వెళ్లడానికి మళ్ళించారు. నిర్మల్ నుండి భైంసా వెళ్లే వాహనాలను నాలుగు సిరివాపూర్ గ్రామం వద్ద నిలిపివేశారు. దీని వల్ల వాహనాలు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఏర్పడ్డాయి.



# రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

(మొదటి పేజీ తరువాయి)

అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్చినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

# దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

# పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

### చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

**హైదరాబాద్, నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి.కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి



పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

## గౌతమ్ అదానీపై గందరగోళం..

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదింస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

## ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

- **నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?**
- **కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్,నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగునూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బంధిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.



# బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

● రూ. లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన ప్రైవేట్ హాస్టల్ సభ్యులు ● హాస్టల్ సభ్యులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం ● ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ హంటర్ రోడ్ లోని ఎస్ఆర్ఆర్ బాయ్స్ హాస్టల్ యజమాని రవీందర్ కుమారుడు కిడ్నీ ఇన్ఫెక్షన్ వలన ఆపరేషన్ చెయ్యడానికి డబ్బులకు ఇబ్బంది పడుతుండగా హాస్పిటల్ ఖర్చుల కోసం నగరంలోని ప్రవేట్ హాస్టల్ సభ్యుల తరుపున బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పొలిటికల్ వైబ్స్ టివి సీఈఓ పుప్పాల రజనీకాంత్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడం జరిగిందని ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రవీందర్ హంటర్ రోడ్ లో ఒక చిన్న ప్రవేట్ బాయ్స్ హాస్టల్ పెట్టుకొని జీవనం గడుపుతుండగా అతని కుమారునికి గతంలో కిడ్నీ ఆపరేషన్ చెయ్యగా 4 లక్షల రూపాయలు ఖర్చు అయ్యిందని, ఇప్పుడు మరొక ఆపరేషన్ అవసరం ఉండగా దానికి 3 లక్షల ఖర్చు అవ్వుతుందని చెప్పగా ఈ విషయం పైన స్పందించి నగరంలోని ప్రైవేట్ హాస్టల్ సభ్యుల ద్వారా రూ. 90 వేలు ఆర్థిక సహాయం చెయ్యగా, కూడా మాజీ చైర్మన్, మాస్టర్జీ విద్య సంస్థల చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ రూ. 10 వేలు ఆర్థిక సహాయం చెయ్యగా.., మొత్తంగా వచ్చిన రూ. ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడం జరిగిందని ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచగిరి రతన్ కుమార్, గొర్రె కృష్ణ, కురిమిళ్ల శ్రీనివాస్, కూడికండ్ల భాస్కర్, మధుసూదన్ రాజ్, మనోహర్, బోయిన చంద్రమౌళి, చిరంజీవి, మోడం కవిత, రోజా, లక్ష్మి యాదవ్, దివ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి పార్థివ దేహానికి నివాళులు

● జిల్లా ఫోటో అసోసియేషన్ అధ్యక్షులు లింగమూర్తి



**నర్సంపేట నవంబర్ 27, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లా శాశ్వత సభ్యుడు ఖానాపూరం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాతం సాయికుమార్ ఆకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 70,000 రూపాయల చెక్కు ను అందించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లడే రవి జిల్లా అధ్యక్షులు జి.లింగమూర్తి.జిల్లా కుటుంబ భరోస ఇంచార్జ్ భూపతి సూరిబాబు జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ రాష్ట్ర నాయకులు బాలచందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు దొంతి సంతోష్, ఎస్కె జావిద్, ఖానాపూర్ మండల అధ్యక్షులు తడుగుల స్వామికోశాధికారి రవి, మండల సభ్యులు గౌరవ అధ్యక్షులు శ్యామ్ ,నర్సంపేట రూరల్ మండల కోశాధికారి సోమేశ్వర్ ,సీనియర్ ఫోటోగ్రాఫర్ లు నరేష్ చెన్నారావుపేట మండల ఫోటోగ్రాఫర్లు అమ్మ రాజు,చిర్రా చంద్రశేఖర్, భాషబోయిన మహేష్, వివిధ మండలాల ఫోటోగ్రాఫర్లు బాల రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సైన్స్ ఫేర్

● ఆకట్టుకున్న ఐఆర్ బేస్డ్ ట్రాఫిక్ డెన్సిటీ సిగ్నల్ అడ్జస్ట్మెంట్

**నర్సంపేట, నవంబర్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మండలంలోని శివాని గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ జిల్లా వ్యాప్తంగా 13 మండలాల్లో ఉన్న పాఠశాలలు ఇందులో పాల్గొన్నారు. శాస్త్రపరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సాహించేలా చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. **ఆకట్టుకున్న ఐఆర్ బేస్డ్ ట్రాఫిక్ డెన్సిటీ సిగ్నల్ అడ్జస్ట్మెంట్.** మనం నిత్యం ఎదుర్కొనే సమస్యల్లో ట్రాఫిక్ ఒకటి. పనుల నిమిత్తం బయటికి వెళ్లే జనాభా ఎక్కువ అవుతుండటంతో రోడ్లపై విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోంది. ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు లాంటి సిటీల్లో ఈ సమస్య నానాటికి పెరుగుతుండటం చూస్తుంటాం. ఈ సమస్యకు చెక్ పెట్టేలా బొల్లికుంట ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కృష్ణ గైడెన్స్ తో విద్యార్థిని నైసిక ప్రాజెక్ట్ ని వివరించారు. ట్రాఫిక్ డెన్సిటీని బట్టి ఎక్కువ ట్రాఫిక్ ఉంటే ఎక్కువ టైం ఉపయోగించడం, తక్కువ ట్రాఫిక్ ఉంటే తక్కువ టైం ఉపయోగించే విధంగా ప్రాజెక్ట్ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడున్న విధానంలో ఎక్కువ ట్రాఫిక్ ఉన్నా అదే టైము, తక్కువ ట్రాఫిక్ ఉన్నా అదే టైం ఉంటున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల తక్కువ ట్రాఫిక్కు ఉన్నప్పుడు తక్కువ టైం ఇవ్వడం, ఎక్కువ ట్రాఫిక్ ఉన్నప్పుడు ఎక్కువ టైం ఇవ్వడం వల్ల టైం ఆదా అవుతుందని తెలిపారు. ట్రాఫిక్ డెన్సిటీని తగ్గించడం వల్ల ప్రయాణీకులకు ఉపయోగకరంగా ఉండటమే కాకుండా ట్రాఫిక్ సిబ్బందికి సైతం సులభతరంగా ఉంటుందన్నారు. రవాణా వ్యవస్థ, వ్యవసాయం, ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అవసరాలను సులభతరంగా తీర్చుకొనేందుకు పరిశోధనలు ఉపయోగపడతాయని ప్రాజెక్ట్ గైడ్ టీచర్ సీహెచ్ కృష్ణ వివరించారు.



# ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్

● ఐదుగురుపై కేసుల నమోదు





**చిట్యాల, నవంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గిద్ద ముత్తారం గ్రామంలో చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది దాదాపు 50 ఇళ్లను తనిఖీ చేసి 60 లీటర్ల ప్రభుత్వ నిషేధిత కుటుంబాలను 300 లీటర్ల పానకమును ధ్వంసం చేసి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారుకార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో ఎస్సై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలని, ఇటువంటి సమస్య వస్తే డయల్ 100 కి ఫోన్ చేయాలని సూచించారు ప్రభుత్వం నిషేధ గుడుంబా గంజాయి పై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ యువకులు పెద్దలు వాటికి దూరంగా ఉండాలని కోరారు గ్రామంలోని యువకులు మంచి చదువులు చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, చెడు అలవాట్లకి పోకుండా తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలని తెలిపారుఇట్టి కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ ఎండి శాఖాన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి , కాంగ్రెస్ నాయకులు




**టేకుమట్ల, నవంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్లంపల్లి మాజీ ఉపసర్పంచ్ .కూర వెంకటరాజు రెడ్డి ఏకైక పుత్రిక చి, తరని రెడ్డి ఎంగేజ్మెంట్ కార్యక్రమం ఈరోజు జమ్మికుంట ఫంక్షన్ హాల్ లో ఎంతో వైభవంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డిహాజరై ఆ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, ఉపాధ్యక్షులు మోతి రాజమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, ఏఎంసి డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్ మాజీ సర్పంచ్ పొలాల సర్వోత్తమ్ రెడ్డి ఎలాబోయిన రాజేందర్,పోల్సాని దేవేందర్ రావు ఆరేపల్లి తిరుపతి, ప్రవీణ్ రావుకన్నవేణి సర్వోత్తమ్ రావు, రాజేందర్, బండ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పాఖల సరస్సు నందు కార్తీక వన సమారాధన



**నర్సంపేట, నవంబర్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** పాఖల సరస్సు ఉద్యానం వనమందు కార్తీక వన దామోదర వ్రత సమారాధన వన భోజనాలు ఘనంగా జరిగాయి.నభూతో నాభవిష్యతి అన్న చందాన పోటెత్తిన భక్త మహిలలు బంధు జనగణముతో, ఏసియా లోనే అతి పెద్దదైన పాఖలా సరస్సు సుందరమైన అటవీ వృక్షాలు సెలయేరు వద్ద సమారాధన కార్యక్రమం వేదికగా ఉదయం 11: 00 గంటలకు అర్చకులు ముదుంబై. రామానూజాచార్య, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎర్ర. జగన్మోహన్ రెడ్డి, వెంశెట్టి శ్రీనివాస్ మరియు కమిటీ బృందం వారి సారథ్యంలో తోలుత మహిళలు శ్రీ లలితా శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణము, కార్తీక దామోదర వ్రతములు శ్రీ ముదుంబై రామానూజా చార్య వారి వేద మంత్రాల మధ్య వన సమారాధన ఘనంగా జరిపించారు, సాంస్కృతిక కార్యక్రమము, ఆటపాటలతో, ఉత్సాహంగా ఉల్లాసంగా, ఆనందోత్సాహాల మధ్య మధ్యాహ్నం వరకు కొనసాగింది, ఆనంతరం సాపాటు కార్యక్రమం తొ కార్యక్రమం సుసంపన్నం ఐనది కార్యక్రమంలో పురోహితులు శ్రీఖరాచార్య, రంగనాధ స్వామి, మహిళలు, వికాస తరంగిని బాధ్యులు భక్తులు, కోటా శ్రీనివాస, రేణుక, లక్ష్మీ,కల్పన తదితరులు పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేషారు,



# విద్యార్థులందరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి: ఎంఈఓ కుమారస్వామి



**మొగుళ్లపల్లి, నవంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో డెటాల్ బానేగా స్వస్థ్ ఇండియా ప్రాజెక్ట్ లో భాగంగా. పరిశుభ్రత పై అవగవన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి కుమారస్వామి చేతుల మీదుగా ఉచితంగా డెటాల్ బానేగా స్వస్థ్ ఇండియా ప్రాజెక్టు వారు అందిస్తున్న సబ్బులని విద్యార్థులకి పంచడం జరిగింది. విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులకు సూచించారు. డెటాల్ బానేగా స్వస్థ్ ఇండియా భూపాలపల్లి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్యామ్ లాల్ ఆరోగ్య సూత్రాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ ప్రాజెక్టులో ఉన్నటువంటి 103 పాఠశాలలో కూడా సబ్బుల పంపిణీ అతి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగ విరమణ సంధర్భంగా ఉపాద్యాయ దంపతులకు సన్మానం



**బయ్యారం,నవంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాల నందు పనిచేయుచున్న ఉపాధ్యాయురాలు వల్లపు రెడ్డి మంగమ్మ,వేణుగోపాల్ రెడ్డి దంపతులకు బుధవారం పదవి విరమణ చేసిన సందర్భంగా వీడ్కోలు కార్యక్రమమును పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ దేవేంద్ర చారి,ఇతర ఉపాధ్యాయ సిబ్బంది శాలువాలతో,పూలతో ఘణంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

# ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ ఆర్థిక చేయూత



**బయ్యారం,నవంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలోని స్థానిక గంగ బజారు నిరుపేద కుటుంబానికి చెందిన బట్టు రాందాస్ సతీమణి బట్టు రమ గత వారం రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతుందని సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్ కావడంతో స్పందించి ఆ పోస్ట్ చూసిన ఇల్లందు మార్కెట్ కమిటీ సెక్రటరీ నరేష్ మానవతా దృక్పథంతో బుధవారం ఆ కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తన వంతు బాధ్యతగా సహాయ,సహకారాలు అందిస్తూ ఎంతో మందికి అండగా నిలుస్తున్నాని తెలిపారు. మార్కెట్ కమిటీ సిబ్బంది రంజిత్,గంగ బజార్ వాసులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట జేసిని కలిసిన సొసైటి చైర్మన్



**బయ్యారం,నవంబర్ 27(పి సి డబ్ల్యూ న్యూస్):**మహబూబాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ కె.వీర బ్రహ్మచారీని కలెక్టర్ కార్యాలయంలో బుదవారం బయ్యారం మండల సొసైటి చైర్మన్ మూలమధూకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శికి టిఆర్ఎస్ నేతల వినతి



**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 27 (పీపీడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం ఇచ్చిన Brs నేతలు.గ్రామం లో వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు రోడ్డుకు ఇరు వైపులా మరియు గ్రామ ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేసినరూ వాటి వల్ల వాహనదారులకు మరియు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి కావున వాటిని తొలగించాలి అని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, మండల యువజన విభాగం నాయకులు ఎడ్ల లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు మీసం రాజాం, పందిర్ల పరుశరా ములు, ఎనగందుల నరసింహులు, జీడీ శ్రీనివాస్, ధర్వేష్, అజముద్దీన్, చందనంశివరామకృష్ణ,శ్రీకాంత్,ఖదీర్, జుబేర్, బన్నీ, ఉన్నారు.

## టిటిఎల్ఎఫ్ ఉపాధ్యక్షుడిగా నల్లబెల్లి నాగరాజు నియామకం



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, నవంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా (టిటిఎల్ ఎఫ్)జిల్లా ఉపాధ్యక్షులుగా నల్లవెల్లి నాగరాజును తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, ఫౌండర్ మాసం రత్నాకర్ గారు నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. నాగరాజు మాట్లాడుతూ (టిటీఎల్ఎఫ్) జిల్లా స్థాయిలో బలోపేతం చేస్తానని లెక్చరర్ల సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన జనరల్ సెక్రటరీ ఊట్కూరి రామచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లింగారావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జి లింగంపల్లి రమేష్, చిన్నోజు రమణాచారి, మానాల నరేష్, తిరుపతి, ఓంకార్, శ్రీకర్, చందు లెక్చరర్లు పాల్గొన్నారు.

## గల్ఫ్ మృత్యుల వారసులకు ప్రోసిడింగ్ పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, నవంబర్ 27(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన పేద దళిత వర్గానికి చెందిన సందరగిరి రమేష్ బ్రతుకు తెరువు నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది. ఇతనికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో భార్య ఇద్దరు చిన్నపిల్లలు దిక్కులేనివార య్యారు. వీరి పరిస్థితిని తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి వెంటనే గల్ఫ్ బాధితుల కు సంబంధించిన ఫండ్ నుండి రూపాయలు 5.00 లక్షల రూ.లు మంజూరు చేయించి వారి కుటుంబాన్ని ఆదుకోవడం జరిగినది.

### కొండగట్టు ఆంజనేయస్వామి గిరిప్రదక్షిణ అరుణాచలం తరహాలో గిరిప్రదక్షిణకు ఏర్పాట్లు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం ఈరోజు శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షణలో భాగంగా గుట్ట చుట్టూ చదును చేయడానికి భూమి పూజ చేయడానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహిచబడినది.కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మత్స్యశాఖ కార్యాలయంకి కుర్చీలు అందజేసిన శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ రమేష్ ముదిరాజ్

● మత్స్యకారులకు ఏ ఇబ్బంది ఉన్న మా ఫౌండేషన్‌ను సంప్రదించవచ్చు ● మత్స్యకారుల కోరిక మేరకు కుర్చీలు ఇచ్చిన శ్రీ మిత్ర ఫౌండేషన్ ● జిల్లాలో మత్స్య కారుల అభివృద్ధి మా లక్ష్యం ● మత్స్య కారుల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటున్నాము ● శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ ● అట్టెం రమేష్ ముదిరాజ్ కు మత్స్య శాఖ తరుపున అభినందనలు ● మత్స్యశాఖ అధికారి అవినాష్



**జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్య శాఖ కార్యాలయంకి నిత్యం వందలాది మంది మత్స్యకారులు వస్తుంటారు. సరిపడ కుర్చీలు లేక మత్స్యకారులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని కొంతమంది మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి రూ.10వేలు వెచ్చించి ఇరవై కుర్చీలు జిల్లా మత్స్య శాఖ అధికారి రామిశెట్టి అవినాష్కి అందించారు. జిల్లా మత్స్య శాఖ అధికారి రామిశెట్టి అవినాష్ మాట్లాడుతూ.. మత్స్య కారుల సమస్యల కోసం మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ కృషి అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. జిల్లాలోని మత్స్య కారులకి నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం మిత్ర ఫౌండేషన్ ద్వారా నా యొక్క వ్యకిగతంగా సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సంఘాల అధ్యక్షులు నర్సయ్య, సమ్మయ్య, శంకర్, ఫౌండేషన్ సభ్యులు జోరు ఈశ్వర్,వంశీ, నాయకులు అంజన్న, మత్స్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ సంబంధిత ఎంట్రెప్రెన్యూర్షిప్ మరియు వ్యవసాయ అనుబంధ రంగాల మీద అవగాహన కార్యక్రమం...



**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గంభిరావుపేట మండలంలోని గోరంటాల గ్రామములో రైతులకు వ్యవసాయ సంబంధిత ఎంట్రెప్రెన్యూర్షిప్ మరియు వ్యవసాయ అనుబంధ రంగాల మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఉద్దేశించి జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని వ్యాపారంగా మలుచుకున్నపుడే రైతులు అధిక లాభాలు ఆర్జించవచని తెలిపారు. అలాగే ప్రస్తుత యాసంగికి అనువైన వరి రకాలు మరియు వాటి గుణ గణాలను వివరించారు మరియు ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. అలాగే వరి కొయ్యాలను కాల్చకుండ నేలలోనే కలియదున్నాలని రైతు సోదరులకు సూచించారు. తదనంతరం జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్. రాజేంద్ర ప్రసాద్, యాసంగి వరిలో పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. ముఖ్యంగా మొగిపురుగు మరియు అగ్గి తెగులు నివారణ చర్యలను రైతులకు తెలియజేశారు. ఆ తరువాత మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ మాట్లాడుతూ రైతులందరూ శాస్త్రవేత్తలు చెప్పిన సలహాలు సూచనలు పాటించాలని మరియు వరి కోయ్యాలను కల్చవద్దని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ముకుంద కుమార్, సాయి మరియు సొసైటీ డైరక్టర్ అంజిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగంను రక్షించికోకపోతే.. బానిసత్వం తప్పదు

● దళిత బహుజన పార్టీ (డిబిపి) జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ ఆఫీస్ ఇండియా అడ్వకేట్ వల్లమూరి కృష్ణ స్వరూప్



**కరీంనగర్ జిల్లా ప్రతినిది, నవంబరు 27(పీసీడబ్ల్యు న్యూస్):** 75 వ భారత రాజ్యాంగ ఆమోదం దినోత్సవం సందర్భంగా నేడు కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్నారు. ముందు జిల్లా కోర్ట్ దగ్గర లోని అంబేద్కర్ గారి విగ్రహం నకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించ్చారు. రాజ్యాంగం కల్పించిన జీవన. మానవ హక్కులను NDA నరేంద్ర మోడీ. తెలంగాణ లోని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ లు కాలరా స్తున్నారని ఆరోపణలు చేసారు. రాజ్యాంగం ను రక్షించికపోతే బౌషత్ లేదన్నారు. దేశ సంపద లు. ప్రభుత్వ రంగ సంస్థల ను కార్పొరేట్ అంబాని. ఆదాని లకు ధారధతం చేయడం.రిజర్వేషన్ లు రద్దు చేయడం. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం. దళిత బహుజన జాతుల పౌర. మానవ హక్కులను. చట్టాలను రద్దు చేయడం వంటి చర్యలు తో అణగారిన రాజ్యాంగ హక్కుల పైన దాడిచేయడం ద్వారా.. అంబేద్కర్ రాజ్యాంగం స్థానం లో సనాతన మను ధర్మ వర్ణ. కుల వివక్షత రాజ్యాంగం ను తీసికొని రావడానికి బీజేపీ కేంద్ర సర్కార్. రాష్ట్ర సర్కార్ లు కుట్రలు చేసారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రక్షించికోవడానికి పౌర సమాజం మనువాద దోపిడీ పాలకులు పైన పోరాటం చేయాలన్నారు. దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 30 నుండి జనవరి 26 వరకూ జరిగే అంబేద్కర్ రాజ్యాంగం రక్షణ ఆందోళన సభ లను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రాగి రాజేష్ ముదిరాజ్. పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మాతంగి హనుమయ్య. పార్టీ నాయకులు మహమ్మద్ చాంద్ పాషా. చిప్పరి కరుణాకర్. పిట్ల ఈశ్వర్.నిచ్చికోల రాంచందర్. మాలమహానాడు జాతీయ కమిటీ సభ్యులు నీరటి శంకర్. పులి రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలి

● కార్మికులపై రోజురోజుకు పెరుగుతున్న వేధింపులను ఆపాలి

● పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలి



**రామగుండం, నవంబర్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** బుధవారం రోజున ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ TUCI ఆధ్వర్యంలో ఆర్ జి వన్ డివిజన్ సిఎస్పి రైల్వే మెయింటినెన్స్ కార్మికుల సమావేశంలో జరిగింది. ఈ సమావేశానికి ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ హాజరై మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని, పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని, యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారి ఆందోళన పిలుపులో భాగంగా రామగుండంలోని వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల అడ్డాల వద్ద కరపత్రాల ఆవిష్కరణ చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుమ్ము ,ధూళీ లో పర్మినెంట్ కార్మికుల తో సమానంగా పనిచేస్తున్నప్పటికీ కాంట్రాక్టు కార్మికులకు సరైన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక కాంట్రాక్ట్ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. కాంట్రాక్టు కార్మికులు అనారోగ్యం వలన కానీ, ఇతర ముఖ్యమైన పనుల వల్ల కానీ కాంట్రాక్ట్ కార్మికులు విధులకు హాజరు కాకపోతే పెనాల్టీలు విధిస్తున్నారు. ఇది సరైనది కాదన్నారు. పైగా కాంట్రాక్ట్ కార్మికులను కట్టు బానిసలుగా చూస్తూ రోజురోజుకు వేధింపులకు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులపై వేధింపులు అధికం అయ్యాయి.నర్సరీ లాంటి కొన్ని విభాగాలలో కనీస వేతనాలు, ఇతర చట్టబద్ధ హక్కులు ,సౌకర్యాలు నేటికీ అమలు కావడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతుంటే గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 5000 రూపాయలు చెల్లించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా వేతనాల పెంపుదల విషయంలో కూడా దృష్టి పెట్టాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు ఇతర చట్టబద్ధ హక్కుల సౌకర్యాలు అమలుగాన్ డిపార్ట్మెంట్లో అమలు చేయాలని ప్రభుత్వాన్ని ,సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమములో PSCWU TUCI నాయకులు కొయ్యడ శంకర్ మాట్ల సమ్మయ్య, శనిగరపు కృష్ణ వి కనకయ్య, గంగుల వెంకటేష్ గాజుల రమేష్ , గడ్డిరాజు,చిన్నయ్య, నేరెళ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలి

● టీడీపీ మండలం అధ్యక్షులు గుండా పర్శరాము గౌడ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిది, నవంబరు 27(పీసీడబ్ల్యు న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు ముఖ్యంమంత్రి డా.వైస్ రాజశేఖర్ రెడ్డి గుండ్లపల్లి దగ్గర విమానాశ్రయం ఎర్పాటు చేస్తామని అన్నారు, తర్వాత అనేక పోరాటాలతో తెలంగాణ సాధించుకుని అప్పటి మాజీ ముఖ్యంమంత్రి కెసిఆర్ కరీంనగర్ కు విమానాశ్రయం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని గన్నేరువరం టీడీపీ మండల అధ్యక్షులు గుండా పరశురాం గౌడ్ ఆరోపించారు, కేంద్రంలో బండి సంజయ్ కుమార్ రాష్ట్ర మంత్రి హెూదాలో పొన్నం ప్రభాకర్ వీరి కృషి తో కరీంనగర్ విమానాశ్రయం తీసుకొని రావాలి కోరారు. తెలంగాణ లో రామగుండం, ఆదిలాబాద్, వరంగల్, కొత్తగూడెం, కరీంనగర్ ను పేరు ప్రతిపాదించేలా చర్యలు చేపట్టాలని కోరారు. కరీంనగర్ జిల్లాలో అనేక గల్ఫ్ కార్మికులు దుబాయ్,మస్కట్ సౌదీ ఖతార్ దేశాలకు పోవడానికి కరీంనగర్ జిల్లా నుంచి హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు 300 కిలోమీటర్లు పోవాల్సి వస్తుంది కరీంనగర్ లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చుట్టూ ఉన్న జిల్లాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని కోరారు.

## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యావ్యవస్థ

● ఫుడ్ పాయిసంతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

● ఎస్ఎఫ్ఐ భూపాల్ పల్లిజిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ

**మంథని(నవంబర్ 27) (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిసన్ కేసులు వెలుగు చూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని వాకిడి ఘటనలో విద్యార్థిని చనిపోయిన కూడా ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే రాష్ట్రంలో విద్య వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది నారాయణపేట మణుగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సామగ్రా విచారణ జరిపించాలని ఘటనకు కారకులైన వారిని కఠినంగా జైలు తీసుకువెళ్లాలని ఎస్ఎఫ్ఐ కోరారు రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర వసతులు అందించకుండా అధికారులు తన కీలు చేపట్టాలని పెరిగిన ధరలను అమలు చేస్తే నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఎస్ఎఫ్ఐ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడు అన్నారు లేనిపక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ రస్నా రమ్య దివ్య కాటారం జూనియర్ కాలేజ్ కమిటీ సభ్యుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

**● ఎస్సి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి ● డిసెంబర్ 8న (ఎంఆర్పీఎస్) గన్నేరువరం మండల కమిటీ ఎన్నిక ● ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27(పీసీడబ్ల్యు న్యూస్):** సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ ద్రోహం చేస్తున్నాడని, కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరుతూ మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాదిగలు ధర్మయుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ పిలుపునిచ్చారు. గన్నేరువరం మండల కేంద్రంలో వెంకటేశ్వర పంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ విభాగాల మండల సమావేశం మండల ఇంచార్జి కనకం అంజిబాబు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారుఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ.. 30 ఏండ్లుగా పోరాటాలు, త్యాగాలు చేసి భారత సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి రాజ్యాంగ ధర్మాసన తీర్పు ద్వారా సాధించుకున్న న్యాయమైన విజయాన్ని జాతికి అందకుండా కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. డీఎస్సీ, గ్రూప్ 1,2,3,4, హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగాలు, ఏ ఈ లు, హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగ నియామకాలు ఎస్సి వర్గీకరణ లేకుండానే భర్తీ చేస్తూ నమ్మకద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు.కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చెసుడు మభ్యపెట్టే మాటలు కాదు వర్గీకరణను అమలు చేస్తున్న పంజాబ్, హర్యానా, తమిళనాడు ప్రభుత్వాలను చూసి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలనీ హితవు పలికారు.రేవంత్ రెడ్డినీ నమ్మితే ఎంత మోసం చేస్తాడో టీచర్ ఉద్యోగ నియమాకాలతో రుజువైందని, ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని, మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు, ఉప కులాలకు ఉద్యోగాలు దక్కనీయకుండా కుట్ర చేస్తున్నారనీ ఈకుట్రలను తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఎస్సి వర్గీకరణను తక్షణమే రాష్ట్రంలో అమలు చేయాలని అప్పటివరకు ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారుపై మాదిగలు పోరాటానికి సిద్ధం కావాలనీ, జాతి యావత్తును యుద్ధానికి సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించి ఎస్సి వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని, ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేస్తూ పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు జాతి భవిష్యత్తు కోసం ఇచ్చే కార్యాచరణకు నాయకత్వం సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కవ్వంపెల్లి మునెందర్మాదిగా జిల్లా నాయకులు కవ్వంపెల్లి రాజన్న మాదిగ మతంగి అనిల్ మాదిగ కల్లెపెల్లి కొమురన్న మాదిగ వేదిరే రాజయ్య మాదిగ గుడెపు లింగయ్య మాదిగ కల్లెపెల్లి సురేష్ మాదిగ రెపాక రాజయ్య మాదిగ కొంపెల్లి లక్ష్మణ్ మాదిగ నగునూరి రాములు మాదిగ కల్లెపెల్లి రాజమల్లు మాదిగ జేరిపోతుల చుక్కయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పని చేసేచోట నివాసముండని ఉద్యోగులు

**● ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**బయ్యారం,27(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు.. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారిదే కీలకపాత్ర.కానీ వారే నిబంధనలకు పాతరేస్తున్నారు.మండలంలో కొందరు ఉద్యోగం ఒక చోట చేస్తారు.నివాసం మరోచోట.ఇంకే ముంది సమయానికి రారు.. పని చేయరనే ఆరోపణలు వస్తున్నాయి.ఇదీ మన ప్రభుత్వ ఉద్యోగుల కొందరి పనితీరు, ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు వెచ్చించి ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు చేర వేయడంలో ప్రభుత్వ ఉద్యోగులదే కీలక పాత్ర. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించేది వారే.అందుకే ప్రభుత్వం పని చేసే చోట నివాసముండాలని నిబంధన విధించింది.మండల వ్యాప్తంగా సగానికి పైగా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు.దీంతో అవసరమైన సమయాల్లో ఉద్యోగులు అందు బాటులో లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పని నిమిత్తం దూరప్రాంతాల నుంచి ఉదయాన్నే కార్యాలయాలకు వచ్చే అధికారి ఎప్పుడు వస్తాడా.! అని ఎదురుచూడాల్సి వస్తోంది.**- ఆలస్యంగా రావడం...తొందరగా వెళ్లడం.** ఇతర ప్రాంతాల్లో నివాసముంటున్న అధికారులు వారు పనిచేసే ప్రాంతాలకు దూరంగా ఉండడంతో కార్యాలయాలకు సమయానికి రాలేకపోతున్నారు. మండలం లోని రెవెన్యూ,మండల ప్రజా పరిషత్, వైద్య, వెటర్నరీ, విద్యా, వ్యవసాయం ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు ఉపాధ్యాయులు, పంచాయతీలకు చెందిన కొందరు ఉద్యోగులు ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు.కొంత మంది ఉద్యోగులు రవాణా సౌకర్యం సక్రమంగా లేదన్న సాకుతో వెళ్లాల్సిన సమయాని కంటే ముందుగానే వెళ్తున్నారు. దీంతో పని నిమిత్తం ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వస్తుంది.సమయానికి కార్యాలయాలకు ఉద్యోగులు, పాఠశాలలకు ఉపాధ్యాయులు రావడం లేదని ఆరోపణలు ఉన్నాయి.**- ఏజెన్సీ అలవెన్సులు,ఇంటి అద్దెలు స్వాహా..** ప్రభుత్వ ఉద్యోగులకు వారి హెరీదాలకు అనుగుణంగా ప్రభుత్వం వేలాది రూపాయలు ఇంటి అద్దె రూపంలో చెల్లిస్తుంది.కొందరు ఉద్యోగు లు స్థానికంగా ఉంటున్నట్లు రుజువులు చూపిస్తున్నా.. .వాస్తవానికి చాలా మంది అదికారులు పట్టణాల్లో నివాసముంటున్నారు. దీంతో ప్రజాధనం అధిక మొత్తంలో దుర్వినియోగం అవుతోంది. ఇలా అధికారులు స్థానికంగా ఉండక పోవడంతో పనుల్లో జాప్యం జరుగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి మండలంలోని ఉద్యోగులు పని చేసే చోటే నివాసం ఉండేలా,నిర్ణీత సమయాల్లో విధులకు సక్రమంగా హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలి




**● హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ ● వైభవంగా ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు ● అలరించిన సాంస్కృతిక సారధి కళాకారుల ఆటాపాట**



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)రాథోడ్ రమేష్ అన్నారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనకు ఏడాది పూర్తి కావొస్తున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్డీవో రాథోడ్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ విజయోత్సవాలు కార్యక్రమాన్ని ఆర్డీవో రాథోడ్ రమేష్ హనుమకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గంగవరపు వెంకట భానుప్రసాద్, ఇతర అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు పథకాన్ని అమలు చేస్తుందని, రూ. 500లకే వంట గ్యాసు పథకం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గంగవరపు వెంకట భానుప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కళాకారులు తమ ఆటాపాటలు, ప్రదర్శనలతో ఆకట్టుకున్నారని అన్నారు. ఈ విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రజా పాలన లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను తమ ఆటాపాటలతో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అంతడుపుల నాగరాజు బృందం ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కళాకారులు చక్రాల రఘు, బృందం తమ ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ప్రారంభమైన ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్ర



**కరీంనగర్ టౌన్, నవంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహాపాదయాత్ర చేపట్టారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ సీమ శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి యాత్రను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వేలాదిమంది ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై విస్తృత తనిఖీ



**టేకుమట్ల నవంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉదయం 5 గంటలకు టేకుమట్ల ఎస్సై జి ప్రసాద్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండలంలోని టేకుమట్ల అంకుశాపూర్ దుబ్యాల గ్రామాల్లో గుడుంబా స్థావరాల పై విస్తృత తనిఖీలు చేయడం జరిగింది, టేకుమట్లలో తుమ్మల నాగరాజు వద్ద ఐదు లీటర్ల గుడంబా దొరకగాకేసు నమోదు చేసినామని ఎస్ఐ తెలిపినారు, హెడ్ కానిస్టేబుల్ రమేష్ కానిస్టేబుల్ మహేందర్

## జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు

**- జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి**

**నర్సంపేట, నవంబర్ 27, (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా స్థాయిలో చెకుముకి సంబరాలను 28.11.2024 త్రివేణి క్యాంపస్ త్రివేణి క్యాంపస్ (గీతాంజలి ప్రైమరీ స్కూలు ) వరంగల్ రోడ్,నర్సంపేట నందు జరుపబడునని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు సుధాకర్ తెలియజేయడం జరిగింది. జిల్లాలోని 13 మండలాల నుండి ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని మండల స్థాయిలో ప్రథమం వచ్చిన 43టీమ్ లు150 మంది విద్యార్థులు జిల్లాస్థాయి చెకుముకి సంబరాలలోపాల్గొంటున్నారని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సంబరాలు జరుగుతాయని, సంబరాలకు హాజరయ్యే టీములు సమయపాలనను పాటిం చాలని అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తెలియజేయడం జరిగింది.

## ఈర్య నాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్

**కురవి, నవంబర్27(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం మాజీ ఎంపీపీ, టిఆర్ఎస్ యువజనవిభాగం రాష్ట్రనాయకులు గుగులోత్ రవి తండ్రి ఈర్యానాయక్ నాయక్ ఇటీవల మరణించగా కురవి మండలంలోని నేరడ శివారు తండాలో ఈర్యానాయక్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, కురవి మండలానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు తదితరులు ఉన్నారు.



# గొట్టాలు పట్టు కోని తిరిగే వారు..యూట్యూబ్ ఐడి కార్డు పెట్టుకొని చెలామణి అవుతున్న వారు జర్నలిస్టులు కారు... హైకోర్టు తీర్పు.....!

- రిపోర్టర్ అని చెప్పు కొనే వారికి చెప్ప పెట్టు
- యూట్యూబ్, ఆర్ఎన్ఐ లేని పత్రికల ఐడి కార్డులా
- ఆర్ఎన్ఐ లేకుంటే పత్రిక కాదు, పాంప్లెట్ అది
- కనీస డిగ్రీ అర్హత లేకుంటే రిపోర్టర్ కానే కాదు
- పదవ తరగతి చదవని వారు కూడా ప్రథమ పత్రికలకు రిపోర్టర్లు అయ్యారు
- దాదాపు 75 శాతం మంది అర్హత లేని వాళ్లే రిపోర్టర్ గా చలామణి
- వీళ్లకు సమస్యలు అసలే రాయడానికి రాదు, వాట్సాప్ గ్రూప్ బ్యాచ్ రిపోర్టర్లు

**హైదరాబాద్, నవంబర్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** వాళ్లకు ఓ అర్హత ఉండదు, ఓ అక్షరం రాయడానికి రాదు, ఒక సమస్య గుర్తించడం తెలియదు, యూట్యూబ్ ఛానల్ పెట్టుకొని సీఈఓ లు అంటారు, ఆర్ ఎన్ ఐ అనుమతులు లేని పత్రికలు పాంప్లెట్ వాటికి కూడా ఐడి కార్డు సృష్టించి రిపోర్టర్లను జాయిన్ చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు పాంప్లెట్లోకి కూడా రిపోర్టర్లను పెట్టుకోవడం ఇప్పుడు సర్వసాధారంగా మారండి మార్కెట్లో చాలా పత్రికలకు ఆర్.ఎన్.ఐ గుర్తింపు లేదు. వాటిలో పనిచేసే రిపోర్టర్లు నకిలీ రిపోర్టర్గా పరిగణించబడతారు. జర్నలిస్ట్ అని చెప్పు కొనే వారికి తగిన అర్హతలు ఉండాలి.నేడు పుట్ పాత్ పూల బండి నడుపు వారినుంచి.మెకానిక్ పని చేసే పరిశ్రమలో వారు కూడా జర్నలిస్టు అంటూ చెప్పుకు తిరుగు తున్నారు.జర్నలిజంలో ఉండే వారు కనీస విద్యా అర్హత డిగ్రీ ఉండాలి. అది కూడా సంస్థ ఐడి పొంది ఉండాలనే నియమాలు ఉన్నాయి. కనీసం న్యూస్ ఏ విదంగా రాయలేని వారు కూడా జర్నలిస్టు అట్టు చెప్పు కొను చున్నారు.







కొన్ని ప్రధాన పత్రికలలో పనిచేసే వారు కనీసం పదవ తరగతి కూడా పాస్ కానీ వాళ్లు జర్నలిస్టులు అయిపోయారు. ప్రభుత్వ స్థలలు కొట్టేస్తున్నారు. రిపోర్టర్ అని చెప్పుకోని తిరుగు తున్నారు. వారికి కనీస విద్యార్హత లేకున్నా జర్నలిస్టు బోర్డు పెట్టుకొని ప్లాట్స్ మిగ్గేస్తున్నారు. నేడు జర్నలిజం లో నైతిక విలువలు లేకుండా పోతున్నాయి. కనీస విద్యార్హత లేని వారు సంస్థలకు డబ్బులు కట్టి అక్రీడిడేషన్ కార్డు కొనుక్కొని జర్నలిజం అంటే చులకన భావం తెస్తున్నారు. అక్షరం విలువ తెలియని వారు కూడా జర్నలిస్టులుగా కొత్త అవతారం ఎత్తుతున్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ అతను ప్రభుత్వ ఉద్యోగులను, ఆర్.ఎం.పి డాక్టర్లను బెదిరిస్తూ నేను జర్నలిస్టు అట్టు ప్రచారం చేసుకొన్నారు. అసలు నిజం తెలియడంతో అతని జీవితం జైలు పాలు ఆయింది. కనీస విద్యా అర్హత లేని ఇలాంటి వారు తెలంగాణ వ్యాప్తంగా చాలామంది ఉన్నారు. దాదాపు 75 శాతం మంది నకిలీ రిపోర్టర్లే రాజ్యమేలుతున్నారు. వాట్సప్ గ్రూపులలో వచ్చిన వార్తలు యధావిధిగా పెట్టి రిపోర్టర్ అంటూ పెటరేగిపోతున్నారు. కనీసం వాట్సప్ వార్తలు కూడా ఎడిట్ చేయలేని దరిద్రులు వీళ్లు. జర్నలిజం పేరున చెలామణి లో ఉన్నారని తెలుస్తోంది. యూట్యూబ్ ఛానల్, ఆ టీవీ, ఆర్ ఎన్ ఐ(RNI)అనుమతి లేని పత్రికల కు రిపోర్టర్లు అనుకునే వాళ్ళు కోర్టు చెప్పిన తీరులో జర్నలిస్టు కారని స్పష్టం అవుతుంది. జర్నలిజం పేరు చెప్పుకొనే వారికి కోర్టు తీర్పు కనువిప్పు తెచ్చింది. వార్త రాయలేని వ్యక్తులు టివిల సంస్థల పేరున జర్నలిజం పేరును దిగజరకుండ తగిన చర్యలు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు అనే పదం విలువలు పెంచాలి. కనీస డిగ్రీ అర్హతలు ఉన్న వాళ్లకు డిపిఆర్ఓల సమక్షంలో రాత పరీక్షలు నిర్వహించి పాసైన వారికే అక్రిడేషన్ కార్డు జారీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి.




# భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి చెరువులో చేపట్టిన పూడికతీత పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులకు సంబంధించిన వివరాలను సాగునీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. పూడికతీత పనులకు సంబంధించి సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్లు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనులకు సంబంధించి సర్వే చేసి దేనికి ఎంత ఖర్చవుతుందనే వాస్తవ అంచనాలను తయారు చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పూడిక తీసిన మట్టిని డంపింగ్ చేసేందుకు స్థలాలను గుర్తించాలని







ఆర్డీవోలను ఆదేశించారు. చెరువు మట్టి కావాలని దరఖాస్తు చేసుకున్న ప్రజలతో అధికారులు సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కుడా అధికారులు మూడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తీసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించగా కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ సీఈ అశోక్ కుమార్, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ సీతారాం, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు

**హైదరాబాద్, నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఈ ఏడాది పాటు అనేక వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అనానరు. బుధవారం గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను 30వ తేదీన మహబూబ్‌నగర్‌లో జరిగే రైతు సదస్సులో వివరించడం జరుగుతుందన్నారు. గురువారం మహబూబ్‌నగర్‌లో భారీ ఎత్తున వ్యవసాయ ప్రదర్శన ఉందన్నారు. మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాల వారీగా ఆయా ఇంచార్జ్ మంత్రులు ఈ కార్యక్రమాలను తీసుకోవాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహబూబ్‌నగర్ రైతు సదస్సు పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 12 నెలల్లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనంత గొప్ప కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిందన్నారు. ఇప్పటికే సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో వరంగల్‌లో, వేములవాడలో భారీ బహిరంగ సభలు నిర్వహించి విజయోత్సవాలను



జరిపామన్నారు. 30న మహబూబ్‌నగర్‌లో పెద్ద ఎత్తున రైతు పండుగ నిర్వహిస్తున్నామని, ఈ రైతు ఉత్సవం గతంలో ఎవరు చేయలేనంత పెద్ద ఎత్తున జరగాలన్నారు. న భూతో న భవిష్యతి అన్నట్టుగా భారీ బహిరంగ సభ నిర్వహించి రైతులకు, వ్యవసాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలు ప్రతి గ్రామంలో రైతులను మహబూబ్‌నగర్ తరలించాలని సూచించారు. అక్కడ జరిగే రైతు ఉత్సవాల్లో మన పెద్దలు చెప్పే కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా చూడాలని సూచించారు.

## అనుముల జగదీశ్వర్ రెడ్డి-రజిత దంపతుల కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్





**కురవి, నవంబర్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** శంషాబాద్ జీఎంఆర్ అరెనా లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల జగదీశ్వర్ రెడ్డి,రజిత దంపతుల కుమార్తె రిత్విక అభిజిత్ రెడ్డి ల వివాహవేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.

## దీక్షా దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులు సీనియర్ నాయకులు జయప్రదం చేయాలి

### - ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు ప్రతినిధి, నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 29వ తేదీన ఉదయం 10 గంటలకు దీక్ష దివాస్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరుగు దీక్ష దివాస్ కార్యక్రమానికి ములుగు జిల్లా వ్యాప్తంగా మండల పార్టీ అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు ఉద్యమకారులు కార్యకర్తలు మహిళ నాయకురాలు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.

## బిజెపి కార్యవర్గ సభ్యుడు గుండెపోటుతో మృతి



**రామడుగు, నవంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలో గుండి గ్రామానికి చెందిన కరీంనగర్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్ వారం రోజుల నుండి జ్వరంతో తీవ్ర తరం అవడంతో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు చికిత్స పొందుతూ మరణించారు. శ్రీనివాస్ మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేసి అప్పగించిన పోలీసులు

**రామడుగు, నవంబర్27 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రానికి చెందిన గంటే మునిందర్, పందికుంట పల్లి గ్రామానికి చెందిన బండ్ల రాం చరణ్ లు ఇటీవల తమ మొబైల్ ఫోన్ లను పోగొట్టుకుని, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా రామడుగు ఎస్సై శేఖర్ సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా వారి మొబైల్ ఫోన్లను రికవరీ చేయించి బాధితులకు అప్పగించారు. ఫోన్లను రికవరీ చేసిన హెడ్ కానిస్టేబుల్ భూమయ్యను ఎస్సై శేఖర్ ప్రత్యేకంగా అభినందించారు.

